క్లుప్తంగా

సీఎం దృష్టికి క్రిస్టియన్ మైనారిటీ సమస్యలు



సీఎం జగన్‌తో ప్రత్తి అన్వేష్

ఇచ్ఛాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి జిల్లాలోని క్రిస్టియన్ మైనారిటీ సంఘం సమస్యలు తీసుకెళ్లినట్లు వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రత్తి అన్వేష్ తెలిపారు. గురువారం విశాఖలో జరిగిన ఇంటర్నేషనల్ కాంగ్రెస్ ఆన్ ఇరిగేషన్ అండ్ డ్రైనేజ్ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన సీఎంను మర్యాదపూర్వకంగా కలిసినట్లు చెప్పారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తాచాటాలి



ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్ ఈశ్వరరావు

కవిటి: రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో సత్తా చాటాలని రాజపురం ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎం.ఈశ్వరరావు ఆకాంక్షించారు. ఈ నెల 4 నుంచి 6 వరకు తిరుపతిలో జరగనున్న పోటీలకు ఇంటర్‌ఫస్టియర్ విద్యార్థులు జయంతి, యాస్మి, కల్పన, వెన్నెల ప్రాతినిధ్యం వహిస్తుండటంతో గురువారం వీరిని అభినందించారు.

మొక్కలను పరిరక్షిద్దాం



మొక్కలతో వైద్య సిబ్బంది

పలాస: భవిష్యత్తు తరాలకు మనం ఇచ్చే నిజమైన ఆస్తులు మొక్కలేనని రెంటికోట పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రశాంతి అన్నారు. రెంటికోటలో గురువారం గ్రీన్‌ఆర్మీ ఆధ్వర్యంలో వివిధ మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ శాసనపురి తిరుమలరావు, సైకియాట్రిస్టు డాక్టరు టి.సునీల్‌కుమార్, గ్రీన్ ఆర్మీ అధ్యక్షుడు బోనెల గోపాల్, రిషికేశవరావు, కామేశ్వరరావు, శ్యామలాదేవి, చిన్నారావు, రాజేశ్వరి, యోగి, హేమంత్, సాయికిరణ్ పాల్గొన్నారు.

గ్యాస్ కనెక్షన్ల పంపిణీ



గ్యాస్ కనెక్షన్‌లను పంపిణీ చేస్తున్న శిమ్మన్న

కోటబొమ్మాళి: రేగులపాడులో సారవకోట జైభీమ్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా 24 మందికి మంజూరైన ఇండియన్ గ్యాస్ కనెక్షన్‌లను వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ దుంగ శిమ్మన్న గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ దుంగ చిన్నమ్మడు, ఎంపీటీసీ దుంగ శ్రీదేవి, గ్యాస్ ఏజెన్సీ యజమాని కె.రాజశేఖర్, జేసీఎస్ కన్వీనర్లు బాడాన సురేష్, పల్లి సింహాచలం పాల్గొన్నారు.

తైక్వాండో పోటీల్లో పోలవరం విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

టెక్కలి రూరల్: మండలంలోని పోలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో ప్రతిభ కనబరిచారని హెచ్‌ఎం పి.విలియమ్స్ తెలిపారు. ఇటీవల జిల్లాలో నిర్వహించిన కొన్న చిన్నారావు మెమోరియల్ చాంపియన్‌షిప్ పోటీల్లో 9వ తరగతి విద్యార్థిని బి.సునీత స్వర్ణ పతకం, ఎస్.జోషిత రజత పతకం సాధించారు. అనంతపురం జిల్లా ధర్మవరంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో 9వ తరగతి విద్యార్థి ఆర్.ఢిల్లేశ్వరి కాంస్య పతకం సాధించారు. వీరితో పాటు వ్యాయామ ఉపాధ్యాయుడు పాండవుల జగదీష్‌ను గురువారం ఉపాధ్యాయులు అభినందించారు.

ఫీల్డ్ అసిస్టెంట్ మృతికి సంతాపం

నందిగాం: లఖిదాసుపురం ఉపాధి క్షేత్ర సహాయకుడు అనుపోజు శ్రీనివాసరావు(38) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. ఈయనకు భార్య చంద్రకళ, కుమార్తె, కుమారుడు ఉన్నారు. శ్రీనివాసరావు మృతి పట్ల ఎంపీపీ శ్రీరామమూర్తి, ఎంపీడీఓ శివప్రసాద్, ఏపీఓ నాగరాజు సంతాపం తెలిపారు.

వడివడిగా విస్తరణ



తారు రోడ్డు వేస్తున్న దృశ్యం

పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలో కేటీ రోడ్డు విస్తరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు జంట పట్టణాలను సుందరంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో రూ.4 కోట్ల మున్సిపల్ నిధులతో డబుల్ లైన్ రోడ్డు పనులు చేపడుతున్నారు. రెండు వైపులా డ్రెయిన్లు, ఫుట్‌పాత్, సెంటర్ డివైడర్లు, పెయింటింగ్, వీధి చిరునామా బోర్డులు, ట్రాఫిక్ నియంత్రిత కేట్‌ఐస్‌లు ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం పలాస జీడిపిక్క కూడలిలో పనులు చురుగ్గా సాగుతున్నాయి.

– కాశీబుగ్గ



శరవేగంగా జరుగుతున్న కేటీ రోడ్డు పనులు



రోడ్డు పనుల్లో మహిళా కూలీలు



ట్రాక్టర్‌తో లోడు తీసుకెళ్తూ..



ట్యాంకర్ ద్వారా వాటరింగ్ చేస్తున్న దృశ్యం

సీఎం జగన్‌ను మళ్లీ గెలిపించండి



పథకాల లబ్ధిని వివరిస్తున్న సమన్వయకర్త దువ్వాడ వాణి

కోటబొమ్మాళి: ప్రతి పేదవాని అభివృద్ధికి అహర్నిశలూ కృషిచేస్తున్న మంచి మనసున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రానున్న ఎన్నికల్లో మరోసారి మద్దతు పలికాలని టెక్కలి వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి కోరారు. గురువారం చిట్టివలస సచివాలయం పరిధిలోని చిట్టివలస, తులసిపేట గ్రామాల్లో గడపగడపకూ మన ప్రభుత్వం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి నాలుగున్నరేళ్లుగా కలిగిన సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. అర్హతే ప్రామాణికంగా పథకాలు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నూక సత్యరాజ్, మాజీ ఎంపీపీ ఎస్.రాఘువరావు, దువ్వాడ హైందవి, సర్పంచ్ సంపతిరావు వెంకటరమణమూర్తి, వాన అసిరినాయుడు, రెడ్డి లక్ష్మణ, బొడ్డు వెంకటరమణ, సుంకరి జనార్దనరావు, మెండ నర్సింగరావు, గూట్ల లక్ష్మణరావు, వాన ఆదినారాయణ, సనపల కృష్ణమూర్తి, గురువెల్లి గోవిందరావు, చింతు శ్రీరాములు, ఎంపీటీసీలు వాన అప్పారావు, బొడ్డు చెంచులు, బొడ్డు అప్పన్న, పి.సత్యం, జేసీఎస్ మండల ఇన్‌చార్జి గెడ్డవలస నాగభూషణరావు, కన్వీనర్లు బమ్మిడి శ్రీనివాస్, రాంపాత్రుని శివారెడ్డి, అక్కురాడ సురేష్, ఎస్.నారాయణరావు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన కృపారాణి



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మాజీ కేంద్రమంత్రి కిల్లి కృపారాణి గురువారం విశాఖపట్నంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఐసీఐడీ సదస్సుకు విచ్చేసిన ముఖ్యమంత్రిని కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

– టెక్కలి

నందిగాంను కరువు మండలంగా ప్రకటించాలి



వ్యవసాయాధికారికి సూచనలిస్తున్న ఎంపీపీ శ్రీరామమూర్తి

నందిగాం: తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో పంటలు కోల్పోయిన రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం నందిగాంను కరువు మండలంగా ప్రకటించాలని ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి తీర్మాణం ప్రతిపాదించగా సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదించారు. గురువారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ అధ్యక్షతన ఎంపీడీఓ శివప్రసాద్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి శ్రీకాంత్ వర్మ మాట్లాడుతూ మండలంలో 20,120 ఎకరాలకు గాను 19వేల ఎకరాలకు ఈ-క్రాప్ నమోదు చేశామన్నారు. వీఏఏల ద్వారా ఎండిన పంటల వివరాలు సేకరిస్తున్నామని, పూర్తి సమాచారం వచ్చాక ఉన్నతాధికారులకు నివేదిస్తామనిచెప్పారు. వివరాలను త్వరగా సేకరించి ఆదుకునే చర్యలు తీసుకోవాలని నౌగాం ఎంపీటీసీ బార్నన బాలకృష్ణ,, పెద్దలవునిపల్లి, కాపుతెంబూరు సర్పంచ్‌లు అట్టాడ శ్రీనివాస్, పోలాకి మోహనరావు కోరారు. అనంతరం పలు అంశాలపై చర్చించారు. సమావేశంలో జెడ్పీటీసీ పేరాడ భార్గవి, లట్టిగాం, దిమిలాడ పీఏసీఎస్ అధ్యక్షులు కురమాన బాలకృష్ణారావు, బాలక మధు, మండల ప్రత్యేకాహ్వానితుడు చిన్ని జోగారావు, మణిగాం సర్పంచ్ మళ్ల సీతారాం, నర్సిపురం వెటర్నరీ డాక్టర్ మన్మధరావు, తదితరులు పాల్గొన్నారు.

గజలక్ష్మికి కుంకుమ పూజలు



పూజాద్రవ్యాలను ఊరేగింపుగా తీసుకెళ్తున్న మహిళలు

ఇచ్ఛాపురం: మున్సిపాలిటీ పరిధిలోని రత్తకన్న గ్రామంలో నిర్వహిస్తున్న గజలక్ష్మి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహిళలు గురువారం కుంకుమ పూజలు నిర్వహించారు. నాయుడువీధిలోని గజలక్ష్మి పూజా మండపం వద్ద సత్యనారాయణ, శివరామ్‌పండా ఆధ్వర్యంలో 116 మంది మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పూజాద్రవ్యాలను బాహుదానదిలో నిమజ్జనం చేశారు.

శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి



వివరాలు వెల్లడిస్తున్న యాజమాన్య ప్రతినిధులు

టెక్కలి: ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఇంజినీరింగ్ విద్యార్థులకు నిర్వహించిన శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కళాశాల డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు కోరారు. ఈ మేరకు గురువారం వివరాలు వెల్లడించారు. కళాశాలలో సీఎస్‌ఎం, సీఎస్‌డీ సెకండియర్‌కు చెందిన 216 మంది విద్యార్థులకు 'వెబ్ డెవలప్‌మెంట్ యూజింగ్ డీజింగ్' అనే అంశంపై శిక్షణ అందజేసినట్లు వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, హెచ్‌ఓడీ ఎం.వి.బి.చంద్రశేఖర్, ఏపీ ఎస్‌ఎస్‌డీసీ స్పాక్ వి.అశోక్‌కుమార్, కోఆర్డినేటర్లు సంగీత, అనూష తదితరులు పాల్గొన్నారు.

సాధికార యాత్ర విజయవంతం చేయండి



పెదంచలలో సమావేశమైన నాయకులు

పలాస: కాశీబుగ్గలో ఈ నెల 5న జరగనున్న సామాజిక సాధికార యాత్రను విజయవంతం చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు పైల చిట్టిబాబు కోరారు. పెదంచలలో గురువారం యాత్ర సన్నాహక సమావేశం నిర్వహించారు. మంత్రి సీదిరి అప్పలరాజు నాయకత్వంలో జరిగే కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఉంగ సాయి కృష్ణ, మండల సచివాలయం కన్వీనర్ దువ్వాడ రవి, వైస్ ఎంపీపీ తలగాన శ్రీరాములు, కొర్ల సంతోష్, వడిశ రామారావు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు మందస విద్యార్థులు



ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

మందస: రాష్ట్రస్థాయిలో జరిగే సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్ పోటీలకు మందస విద్యార్థులు ఎంపికయ్యారు. జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ సెలక్షన్లలో మందస పట్టణంలోని శ్రీరాజా శ్రీనివాస స్మారక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. అండర్-14 విభాగంలో సీర కావ్య, మద్దిల మణికంఠ, అండర్-17లో బైరెడ్ల పవన్, మామిడి మణికంఠ, మట్ట యశ్వంత్, అండర్-19 విభాగంలో మదకల మణికంఠ, జన్నిల సంతోష్, బాలుబెహరా, బేస్‌బాల్ పోటీలు అండర్-14లో సీర శ్లోక ఎంపికయ్యారు. వీరిని గురువారం పాఠశాల హెచ్‌ఎం జె.రవికుమార్, పీడీ ఎం.తిరుపతిరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

చెరువు హద్దులు తేల్చాలని వినతి



సబ్ కలెక్టర్‌కు సమస్య విన్నవిస్తున్న గోపాలకృష్ణ

టెక్కలి: సంతబొమ్మాళి మండలం ఇజ్జువరం పంచాయతీలో సర్వే నంబరు 422లో గల కృష్ణ రాయ సాగరం హద్దులను తేల్చాలని అదే గ్రామానికి చెందిన వజ్జ గోపాలకృష్ణ టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమార్‌కు గురువారం విన్నవించారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం చెరువు గ్రామ పంచాయతీ ఆధీనంలో ఉన్నట్లు చూపుతోందని, రైల్వే అధికారులు మాత్రం తమ చెరువుగా నమోదు చేస్తున్నారని వివరించారు. చెరువు ఆధారంగా సుమారు 70 ఎకరాలు సాగు చేస్తున్నారని తెలిపారు. తక్షణమే అధికారులు స్పందించి చెరువుకు హద్దులు తేల్చి రైతులను ఆదుకోవాలని విన్నవించారు.

ఇంటింటికీ శుద్ధజలమే లక్ష్యం



కుళాయి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి

కంచిలి: ప్రతి ఇంటికీ శుద్ధమైన తాగునీరు అందించడమే లక్ష్యమని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి అన్నారు. అంపురం పంచాయతీ పెద్ద అంపురంలో జల్‌జీవన్‌మిషన్ పథకం ఫేజ్-2లో భాగంగా రూ.60లక్షల అంచనా వ్యయంతో మంజూరైన ఇంటింటికి కుళాయి పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు మద్ది అప్పారావు, పొందూరు ముఖలింగం, ఇప్పిలి క్రిష్ణారావు, పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవ పాత్రో, జేసీఎస్ కన్వీనర్ కొణపల సురేష్, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు దుర్గాసి ధర్మారావు, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ మోహనరావు, ఉపసర్పంచ్ లింగం కేశవరావు, మద్ది ఆదినారాయణ పాల్గొన్నారు.

విద్యార్థిని అదృశ్యంపై ఫిర్యాదు

టెక్కలి రూరల్: టెక్కలిలో బీఎస్సీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న తన కుమార్తె బుధవారం నుంచి కనిపించడం లేదని ఆమె తండ్రి గురువారం టెక్కలి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అక్కతో కలిసి కళాశాలకు వెళ్లి తిరిగి రాలేదని పేర్కొన్నారు. కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ-2 రమేష్‌బాబు తెలిపారు.

వైద్య శిబిరాల నిర్వహణలో అధికారుల కృషి భేష్



కోటబొమ్మాళి: ముగింపు సభలో అధికారులు, ఆరోగ్య సిబ్బందితో ప్రజాప్రతినిధులు

కోటబొమ్మాళి: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల విజయం వెనుక అధికారుల కృషి అమోఘమని జెడ్పీటీసీ సభ్యుడు దుబ్బ వెంకటరమణారావు అన్నారు. గురువారం కోటబొమ్మాళి మండలం జర్జంగి సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. అనంతరం విజయోత్సవ సభ నిర్వహించి ఎంపీడీఓ, ఆరోగ్య సిబ్బందిని సన్మానించారు. మండల వ్యాప్తంగా 24 సచివాలయాల్లో 10,123 మందికి వైద్యసేవలందించామని వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కె.ఫణీంద్రకుమార్, సర్పంచ్ అన్నెపు సుశీల, వైఎస్సార్ సీపీ నాయకులు రోణంకి మల్లయ్య, పేడాడ వెంకటరావు, సింగిపురం వినోద్, తిలారు వైద్యులు డాక్టర్ మెండ మనీషా, డాక్టర్ నీరజ తదితరులు పాల్గొన్నారు.



మందస: అంబుగాంలో పౌష్టికాహార ప్రదర్శన తిలకిస్తున్న ఎంపీపీ డొక్కరి దానయ్య



కోటబొమ్మాళి: అంగన్‌వాడీ స్టాల్‌ను పరిశీలిస్తున్న జెడ్పీటీసీ వెంకటరమణారావు

రాష్ట్రానికి ద్రోహం చేసిన బీజేపీ



మాట్లాడుతున్న సీపీఎం అఖిల భారత నాయకుడు విజూకృష్ణన్

మందస: రాష్ట్రానికి భారతీయ జనతా పార్టీ ద్రోహం చేసిందని సీపీఎం అఖిల భారత నాయకుడు విజూకృష్ణన్ ధ్వజమెత్తారు. మందస పట్టణంలో గురువారం ప్రజారక్షణభేరి బస్సు యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లౌకికవాదం, ప్రజాస్వామ్య పరిరక్షణ, అసమానతలు లేని అభివృద్ధికి ప్రజారక్షణభేరి యాత్రను కొనసాగిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు మంతెన సీతారాం, బి.తులసీదాసు, కె.లోకనాథం, ఎ.వి.నాగేశ్వరరావు, కె.ధనలక్ష్మి, ఎం.హరిబాబు, కె.మోహనరావు, ఎస్.ప్రసాద్, ఎన్.గణపతి, పి.కృష్ణమూర్తి, కె.గోపినాథ్, ఆర్.దిలీప్‌కుమార్, ఎం.ధర్మారావు, పి.దేవేంద్ర పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

రూ.10 వేల జమ ప్రచారం నమ్మవద్దు

టెక్కలి: కేంద్ర ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల సభ్యుల ఖాతాలకు రూ.10 వేలు జమ చేస్తారనే ప్రకటనలు నమ్మవద్దని వైఎస్సార్ క్రాంతి పథం టెక్కలి ఏపీఎం జి.నారాయణరావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 'లోకాస్ యాప్ 'లో స్వయం సహాయక సంఘాల వివరాలను మాత్రమే ఆన్‌లైన్ నమోదు చేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రతి స్వయం సహాయక సంఘ సభ్యురాలికి ప్రధాని మోదీ రూ.10 వేలు అందజేస్తారనేది తప్పుడు ప్రచారం మాత్రమేనని తెలిపారు.

బైక్ చోరీకి విఫలయత్నం

టెక్కలి రూరల్: స్థానిక అంబేడ్కర్ జంక్షన్ సమీపంలో నివాసముంటున్న అప్పన్న అనే వ్యక్తి బుధవారం రాత్రి ఇంటి వద్ద పార్కు చేసిన ద్విచక్రవాహనం మరుసటి రోజు కనిపించకపోవడంతో కంగారు పడ్డాడు. ఇంటికి కొంత దూరంలో బండి కనిపించడంతో ఊపిరి పీల్చుకున్నాడు. బండి అక్కడికి ఎలా వెళ్లిందో స్థానిక సీసీ కెమెరాను పరిశీలించగా గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనం తోసుకుంటూ వెళ్లడం కనిపించింది. అనంతరం పోలీసులకు సమాచారం అందించారు. వారిని గుర్తించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో కె.టి.రోడ్డు విస్తరణ పనుల నేపథ్యంలో శుక్రవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ ఎస్.వివేకానంద ఒక ప్రకటనలో తెలిపారు. పలాస ఈఆర్‌ఓ కార్యాలయం ఈఈ జి.ప్రసాదరావు ఆదేశాల మేరకు పలాస జీడిపిక్క బొమ్మ, అన్నపూర్ణ ఆశ్రమం, ఉదయపురం, ఫిష్ మార్కెట్, రెడ్డికవీధి, ఉల్లాసపేట తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

రోడ్డుపైకి మురుగునీరు వదిలితే చర్యలు

కంచిలి: మండల కేంద్రంలో ఎస్.ఆర్.సి.పురం పంచాయతీ పరిధిలో ఆర్‌అండ్‌బీ మెయిన్‌రోడ్డుపైకి మురుగునీరు విడిచిపెడితే గృహ యజమానులపై చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. గురువారం మురుగునీరు నిల్వ ఉన్న ప్రాంతాన్ని ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ మోహనరావు, పంచాయతీ కార్యదర్శి ఉషా జ్యోతి, ఇంజినీరింగ్ అసిస్టెంట్ ఇంద్రజ రిశీలించారు. ఇళ్ల పరిసరాల్లోనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. కాగా, ఇక్కడ పాడైన రోడ్డు గుంతలను వెంటనే పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు.

పకడ్బందీగా సీస్ సర్వే పరీక్షలు

ఇచ్ఛాపురం రూరల్: పాఠశాలల్లో 3, 6, 9 తరగతుల విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను అంచనా వేసేందుకు 'సీస్' పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని ఎంఈఓ కురమాన అప్పారావు అన్నారు. ఈ మేరకు గురువారం మండల విద్యావనరుల కేంద్రంలో ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎంలకు సూచనలందించారు.

గ్రంథాలయ రికార్డుల పరిశీలన

టెక్కలి: శాఖా గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని సంస్థ జిల్లా కార్యదర్శి బి.కుమార్‌రాజు కోరారు. గురువారం టెక్కలి గ్రంథాలయాన్ని సందర్శించి రికార్డులు పరిశీలించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి బి.రూపావతి పాల్గొన్నారు.

వీపీఆర్‌పీ సర్వేపై అవగాహన

టెక్కలి: స్వయం సహాయక సంఘాల సభ్యులకు జీవనోపాధికి అవసరమైన అంశాలను గుర్తించేందుకు వైఎస్సార్ కాంతి పథం ద్వారా గ్రామీణ పేదరిక తగ్గింపు ప్రణాళిక (వీపీఆర్‌పీ) సర్వేపై ఉన్నతాధికారులు గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏపీఎం జి.నారాయణరావుతో పాటు సిబ్బంది హాజరయ్యారు.